ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
తూర్పుగోదావరి
16+4
బుధవారం 14 మార్చి 2018

## 'పరిశోధనాంశాలను బోధించాలి'



సదస్సులో మాట్లాడుతున్న వీసీ కుమార్

జేఎన్టీయూకే, మార్చి 13: నూతన పరిశోధనాంశాలపై విద్యార్థులు పట్టు సాధించేలా అధ్యాపకులు తీర్చిదిద్దితే ప్రపంచీకరణ సవాళ్లను సులువుగా ఎదుర్కొంటారని జేఎన్టీయూకే ఉపకులపతి వీఎస్ఎస్ కుమార్ తెలిపారు. వర్సిటీలోని సెనేట్‌హాల్లో మంగళవారం ఇంక్యుబేషన్ సెంటర్ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో క్లౌడ్ కంప్యూటింగ్ సైబర్ సెక్యూరిటీ అంశంపై కార్యక్రమాన్ని నిర్వహించారు. వీసీ కుమార్, ఇండోర్ ఐఐఎం ప్రొఫెసర్ భట్టా, ఇంక్యుబేషన్ సెంటర్ డైరెక్టర్ జేవీఆర్‌మూర్తి విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. వీసీ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో కృత్రిమ మేధస్సు, క్లౌడ్‌కంప్యూటింగ్ సైబర్ సెక్యూరిటీ సాంకేతికతను అధికంగా వినియోగిస్తున్నారన్నారు. డైరెక్టర్లు, ప్రోగ్రాం డైరెక్టర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

నేటి దినపత్రిక
సూర్య
తూర్పు గోదావరి
బుధవారం,14 మార్చి 2018
8పేజీలు

## జెఎన్‌టియుకెలో 'క్లౌడ్ కంప్యూటింగ్ అండ్ సైబర్ సెక్యూరిటీ' ప్రోగ్రాం



కాకినాడ, మేజర్‌న్యూస్ : 'క్లౌడ్ కంప్యూటింగ్ అండ్ సైబర్ సెక్యూరిటీ' అను అంశంపై ఒక్కరోజు జాతీయస్థాయి ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ ప్రోగ్రాం జెఎన్‌టియుకె ప్రాంగణంలో మంగళవారం సెనేట్ హాలు నందు ఇంక్యుబేషన్ సెంటర్ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉపకులపతి ప్రొ.వి.ఎస్.ఎస్.కుమార్ విచ్చేయగా గౌరవ అతిథులుగా ఐఐఎం ఇండోర్ నుంచి ప్రొ.ఎన్ఎంకె.భట్టా, ఇంక్యుబేషన్ సెంటర్ డైరెక్టర్ ప్రొ.జెవిఆర్.మూర్తి వేదికనలంకరించారు. ఈ నేపథ్యంలో ముఖ్యఅతిథి ఉపకులపతి ప్రొ.విఎస్ఎస్.కుమార్ మాట్లాడుతూ కేవలం అధ్యాపకులు సబ్జెక్ట్‌నే కాకుండా ఆధునిక సాంకేతికతను అందిపచ్చుకునేలా, నూతన పరిశోధానాంశాలపై పట్టు సాధించగలిగేలా విద్యార్థులను తీర్చిదిద్దితే వారు ప్రపంచీకరణ సవాళ్లను సునాయాసంగా ఎదుర్కొంటారన్నారు. ప్రస్తుత తరుణంలో కృత్రిమ మేధస్సు, క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ సాంకేతికతను అధికంగా వినియోగిస్తున్నారని, వీటి ద్వారా సైబర్ నేరాలను అదుపు చేసేందుకు వీలు కలుగుతుందన్నారు. ఐఐఎం ఇండోర్ ప్రొఫెసర్ డా.ఎన్ఎంకె.భట్టా మాట్లాడుతూ సైబర్ సెక్యూరిటీ వ్యవస్థ వలన సమాజంలో మారుతున్న అంశాలు, వివిధ రకాల సమస్యలు, వాటి పరిష్కారాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌లు, ప్రోగ్రాం డైరెక్టర్‌లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, అనుబంధ కళాశాలల అధ్యాపకులు, ఎంటెక్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.